క్లుప్తంగా

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పామర్రు(పమిడిముక్కల): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికమైన భావనను పెంపొందించుకోవాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలం మేడూరు గ్రామంలోని లోయ వారి అంకమ్మ దేవర సంబరాలను ఆదివారం ఘనంగానిర్వహించారు. ఈజాతర మహోత్సవంలో ఎమ్మెల్యే అమ్మవారికి పూజలు చేశారు. స్థానికులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. లోయ కుటుంబ సభ్యులు, మండల స్థాయి పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు. రాపర్లలో రెండురోజులుగా నిర్వహిస్తున్న గంగానమ్మ జాతర ఆదివారంతో ముగిసింది. గ్రామస్తులు గంగానమ్మ తల్లికి విశేషంగాపూజలు చేసి, మొక్కుబడులను తీర్చుకున్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం

గుడివాడ టౌన్: ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ 26వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ పూర్ణచంద్రరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ ఫౌండర్ అశ్వార్‌దాస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నడక ఆరోగ్యానికి మంచిదనే విషయాన్ని గుర్తించి అశ్వార్‌దాస్ ఏర్పాటు చేసిన అసోసియేషన్ అంతర్జాతీయంగా నడకను ప్రజలకు అలవరుస్తుందని అసోసియేషన్ సభ్యులు అన్నారు. వాకర్స్ జిల్లా గవర్నర్ డివి ఎస్ రామలింగరాజు, సెక్రటరి పీవీడీ ప్రసాదు, కోశాధికారి కె.సాయిబాబు, మాజీ గవర్నర్ బొగ్గారపు తిరుపతయ్య, డిప్యూటీ గవర్నర్ మల్లిక్, క్లబ్ అధ్యక్షుడు సీహెచ్ నారాయణరెడ్డి, కార్యదర్శి శివ, మహిళ అధ్యక్షురాలు రమ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఉత్తమ లయన్స్ చైర్మన్‌గా శింగంశెట్టి

గుడ్లవల్లేరు: జిల్లాలోనే అత్యుత్తమ సేవలను అందించిన క్లబ్ చైర్మన్‌గా గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ చైర్మన్ శింగంశెట్టి ఆదినారాయణకు జిల్లా లయన్స్ క్లబ్ వారు ఉత్తమ చైర్మన్‌గా అవార్డును అందించారు. శనివారం రాత్రి విజయవాడలో డిస్ట్రిక్ట్ 316డి అవార్డ్స్ ఫంక్షన్‌లో తనకు అవార్డును ప్రదానం చేశారని ఆదినారాయణ ఆదివారం తెలిపారు. లయన్స్ జిల్లా గవర్నర్ శ్రీకాంతి చేతుల మీదుగా తనతో పాటు తమ క్లబ్ సెక్రటరీ ఎం.ఎస్.మూర్తి, లయన్స్ ప్రతినిధులు వై.పి.సి.ప్రసాద్, వల్లభనేని సుబ్బారావు, పుల్లేటి విజయ్, వల్లభనేని కృష్ణప్రసాద్, పోలవరపు వెంకట్రావు, పొట్లూరి రవికుమార్, డి.రామకృష్ణ, గుత్తికొండ సుభాష్ చంద్రబోస్, నాగేశ్వరరావు ఉత్తమ అవార్డులను అందుకున్నట్లు పేర్కొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



తోట్లవల్లూరులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు(తోట్లవల్లూరు): అకాల వర్షాలతో పంటలు నష్ట పోయిన రైతులకు అండగా ఉంటూ ఆదుకుంటామని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. తోట్లవల్లూరు గ్రామంలోని ది సౌత్ వల్లూరు కో ఆపరేటివ్ కన్స్యూమర్ సొసైటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులు తమ పంటను కొనుగోలుకేంద్రాల వద్దకు తీసుకువచ్చి అమ్మకాలు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గిట్టుబాటు ధరలకే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులకు ఏ సీజన్‌లో నష్టం ఏర్పడితే అదే సీజన్‌లోనే పరిహారం అందించి రైతులకు అండగా ఉండడమే ఈ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఏ ఒక్కరైతు పరిహారం అందలేదని, పంటలు కొనుగోలు చేయడం లేదన్న మాటే రాకూడదని అధికారులకు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పొలాల్లో పంటల ఎన్యూమరేషన్ చేయాలన్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను త్వరిత గతిన పంపాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని రైతులకు ఏమైన అభ్యంతరాలు ఉంటే తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చి తగు విధమైన న్యాయం పొందవచ్చన్నారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ చైర్మన్ రావులపల్లి వాసు, నాయకులు ఈఎస్ కోటేశ్వరరావు, ఈడ్పుగంటి రూబేన్, మోర్ల పూర్ణ ప్రసాద్, సోలే నాగరాజు, పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన

కైకలూరు (కలిదిండి): మండలంలోని కోరుకొల్లు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) వద్ద 220 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన రూ.30 లక్షల పీఏసీఎస్ నిధులతో గోడౌన్ నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.3.68 కోట్లతో 14 సహకార కేంద్రాల వద్ద నూతన నిర్మాణాలు చేపట్టామన్నారు. కేడీసీసీ ద్వారా రైతులకు పెద్ద ఎత్తున రుణాలు అందుతున్నాయన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆటపాకలో జరుగుతున్న కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులు, కలిదిండిలో వాటర్ ఫిల్టర్ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే డీఎన్నార్ పరిశీలించారు. కన్నా రమేష్, బొప్పాలా రాము, కన్నా ముసలయ్య, వడ్లాని సుబ్బారావు, సింగంశెట్టి రాము, వేల్పూరి నాగేశ్వరరావు, సిద్ధాబత్తుల శ్రీరామమూర్తి, చిట్టూరి బుజ్జి, మసిముక్కుల వెంకటేశ్వరరావు, గుడివాడ ఫణి కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

గుడివాడ టౌన్: స్థానిక పిన్నమనేని కాలనీలో నాగ దుర్గాదేవి సమేత శ్రీ భద్రకాళీ ప్రత్యంగిర, అనంత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ 23వ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. తొలుత భద్రకాళీ అమ్మవారికి పూజలు చేసిన అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పి.కిషోర్ కుమార్, గానుగుల పద్మ, నాగమణి, మచ్చు పద్మ, వైఎస్సార్ సీపీ నాయకులు ఆంజనేయ ప్రసాదు, మహిళ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు

మొవ్వ: ఏపీ మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా మొవ్వ గ్రామంలోని పీఏసీఎస్‌లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఎంఏవో కే శివ ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు ధాన్యంలో తేమ 14 శాతంలోపు ఉండేటట్లుగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాన్ని సంప్రదించాలని, క్వింటా ధర రూ.1962 చెల్లిస్తున్నట్లు వెల్లడించారు.. మొక్క జొన్న అమ్మాలనుకున్న రైతులు ఆయా గ్రామాల్లో ఆర్‌బీకేల్లో ముందుగా సీఎంయాప్‌లో రిజిస్టరు చేయించుకుని, మొవ్వ పీఏసీఎస్‌కు రావాలని సూచించారు.

ముగిసిన కల్యాణ మహోత్సవాలు

ఎలకుర్రు(పామర్రు): మండలంలోని ఎలకుర్రు గ్రామంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న భ్రమరాంబ సమేత చెన్న మల్లికార్జునస్వామి ఆలయ కల్యాణ మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆలయ ధర్మకర్తకాశీనాథునినాగేశ్వరరావు స్వామివారి పల్లకీని భుజాలపై మోసి ఊరేగింపు నిర్వహించారు. వేలాదిమందికి అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.

ముత్యాలమ్మకు ఎమ్మెల్సీ పూజలు

కైకలూరు: ముత్యాలమ్మ ఆశీస్సులు ప్రజలందరికీ చేరాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. గోకర్ణపురంలో గ్రామదేవత ముత్యాలమ్మ మూడో వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా ఆదివారం ఆయన పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని కోరారు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీల సంఘ నేతకు సత్కారం

ముదినేపల్లి రూరల్: రాష్ట్ర ఎంపీపీల సంఘ కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన ముదినేపల్లి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నేతలు ఆదివారం అభినందించారు. ముదినేపల్లి-1 ఎంపీటీసీ సభ్యుడు జంపాన కోటయ్య, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు రామన నాగరాజు ఆధ్వర్యంలో సత్కరించి అభినందనలు తెలియజేశారు. బొర్రా శేషుబాబు, రాజులపాటి ప్రసాద్, జన్ను రాంబాబు, పళ్ళెం ఆంజనేయులు, కొల్లి నాని, అల్లాడిసాయి, గూడపాటి వరప్రసాద్,పేర్ని పృథ్వీ సత్కరించిన వారిలో ఉన్నారు.

ఆలయంలో హోమాలు

ముదినేపల్లి రూరల్: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో యాగాలు నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో ఈనెల 12 నుంచి 17వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ కార్యక్రజుమంలో పాల్గొని చేయాలని కోరారు.

విద్యార్థినికి బహుమతి అందజేత

పామర్రు: పదో తరగతి పరీక్షలలో ఏఎస్ఎం ఎయిడెడ్ హైస్కూలు విద్యార్థులు ఘన విజయంసాధించారని ప్రిన్సిపాల్ ఏపూర్ణచంద్రా రెడ్డి తెలిపారు. ఆదివారం విజేతలైన విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు హాజరయిన 42 మంది విద్యార్థులలో 25 మంది విద్యార్థులు ప్రథమ స్థానం పొందారని అన్నారు. ఎన్.యశస్వి 580 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవగా ప్రిన్సిపాల్ రూ.25,558 విలువైన చెక్కును అందజేశారు. ఆరుగురు విద్యార్థినులు 500 మార్కులు సాధించి డిస్టింక్షన్‌లో నిలిచారని అన్నారు. హెచ్ఎం శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆధ్యాత్మిక చింతన అవసరం

ఎంపీ శ్రీధర్



వీరలంకమ్మ జాతరలో ఎంపీ కోటగిరి, ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎంపీ కోటగిరి శ్రీధర్ చెప్పారు. కలిదిండి మండలం పెదలంక శివారు పల్లెపాలెంలో గ్రామదేవత వీరలంకమ్మ జాతర ఉత్సవంలో ఆదివారం ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కలిదిండి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఐనాల బ్రహ్మాజీరావు, గ్రామ సర్పంచ్ మోకా లక్ష్మీ, గ్రామ పెద్దలు పానిపిరెడ్డి శ్రీనివాసరావు, మోకా రామకృష్ణ, ఇమ్మానేని రాము, కోకా సూర్యనారాయణ, ఇంటి కోటేశ్వరరావు, సయ్యపురాజు గుర్రాజు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

మన్యం వీరుడు అల్లూరికి నివాళి



కోసూరులో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కోసూరు(మొవ్వ): స్వాతంత్ర్య పోరాట విప్లవ వీరుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలను, పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోసూరు గ్రామ మాజీ సర్పంచ్ చిందా వీర వెంకట నాగేశ్వరరాజు (బుజ్జి) అన్నారు. అల్లూరి సీతారామ రాజు వర్ధంతిని మొవ్వ మండలం కోసూరులో ఆదివారం నిర్వహించారు. స్థానిక అల్లూరి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. క్షత్రియ సంఘం యువజన నేతల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దళపతిరావు రామకృష్ణంరాజు, కోసూరు వెంకట అప్పారావు, ఎన్.సరసరాజు, చిందా కృష్ణ రాజు, దళపతిరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు: విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు సేవలను జాతి ఎప్పటికీ మరువదని కైకలూరు నియోజకవర్గ క్షత్రియ అసోసియేషన్ అధ్యక్షుడు పేరిచర్ల రామరాజు అన్నారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా కైకలూరు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయశంకర్ నిర్వహణలో ఆదివారం హైస్కూల్‌లో అల్లూరి విగ్రహానికి నివాళి అర్పించారు. క్షత్రియ అసోసియేషన్ సెక్రటరీ ఆర్‌వీఎస్ సూర్యనారాయణ (పడవల రాజు), ట్రెజరర్ ప్రసాదరాజు, వాకర్స్ సభ్యులు దండు రంగరాజు, బందెల లక్ష్మణరావు, తిమ్మిరెడ్డి అప్పారావు, రుద్రపాక రత్నారావు, వేణుగోపాలరావు, గునిపూడి త్రినాథ్, కావడి వెంకన్న పాల్గొన్నారు. భుజబలపట్నంలో అల్లూరి విగ్రహానికి సామాజికసేవాకార్యకర్త లావేటి వీరశివాజీ నివాళులర్పించారు. పెన్మత్స కృష్ణంరాజు, గుజ్జుల రామలక్ష్మి, శ్రీకాంత్, మత్తె మేజర్, సువర్ణరాజు, ఏవీ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడొద్దు



ఎమ్మెల్యేను కలిసిన డీఎస్పీ శ్రీకాంత్

గుడివాడ టౌన్: నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశంలో రాజీపడొద్దని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) సూచించారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ శ్రీకాంత్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలులో ప్రజల అవసరాలు తీర్చడంలో ఎంతో కృషిచేస్తుందని శాంతి భద్రతలు విషయంలో కూడా అదేతీరు కొనసాగించాలని అన్నారు. ప్రజలకు మంచి జరిగే విధంగా పోలీసులు వ్యవహరించాలని ఆయన సూచించారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ

పామర్రు: స్థానిక ఎన్టీఆర్ కాలనీలో బొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి నిర్మించిన రామాలయ ప్రాంగణంలో దశావతారాల విగ్రహాల ప్రతిష్ఠాకార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది చిత్తరువు నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. పరాశరం రామకృష్ణమాచార్యులు పాకయాజీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, కృష్ణా మిల్క్ యూనియన్ జిల్లా ట్రస్టు బోర్డు సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.